నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 05 నవంబర్ 2024 | పేజీలు 8



## త్వరలో అన్ని హంగులతో రాజధాని

### మంత్రి నారాయణ వెల్లడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** త్వరలోనే అన్ని అంగులతో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం అమరావతిలో జరిగిన సీఆర్డీఏ 39 వ అధారిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాజధానిని మూడు ముక్కలాట చేసిందన్నారు. అమరావతి తిరిగి నిర్మించేందుకు ప్రభుత్వం వచ్చిన తర్వాత జూలై 29న ఇంజినీర్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో నిలిచిపోయిన పనుల విషయంలో ఎలా ముందుకెళ్లాలని దానిపై చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబర్ 29న నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. పాత టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు ఎలా పిలవాలని 23 అంశాలతో నివేదిక ఇచ్చారని తెలిపారు. కమిటీ ఇచ్చిన నివేదికను అధారిటీ ఆమోదించినట్లు తెలిపారు. అందులో కొత్తగా టెండర్లు పిలవాలని అధారిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అధారిటీ నిర్ణయంతో డీఆర్డీఏ కమిషనర్ ఏజెన్సీలతో

-మిగతా 2లో

## ప్రతి అర్జీని అధికారులు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు.

వివరాలు 02లో



## సీఎంను కలిసిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి టీటీడీ బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం అమరావతిలోని సీఎం నివాసానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులు.. ఈ సందర్భంగా సీఎంని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. దేవదేవుడి సేవకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శ్రీవారి భక్తులకు సేవ చేస్తామని వారు స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుకు పనబాక దంపతుల కృతజ్ఞతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యురాలుగా నియమితులైన మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, పనబాక కృష్ణయ్య దంపతులు సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.



# ప్రతి అర్జీని అధికారులు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్న దృష్ట్యా అధికారులు ఆ దిశగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చూపకుండానే ఆయా అర్జీలను మూసి వేయకూడదన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాని సందర్భాలలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీల పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 339 అర్జీలు అందాయి. ఇందులో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించి 127 అర్జీలు, మున్సిపల్ శాఖకు సంబంధించి 30, పంచాయతీ రాజ్‌కు సంబంధించి 51, పోలీసు శాఖకు సంబంధించి 6 అర్జీలు, సర్వే శాఖ 22 అర్జీలు, సెర్ప్ 19, పౌర సరఫరాల శాఖ 13 అర్జీలు ఉన్నాయి.

**ప్రభుత్వ బడుల్లో చదివే బధిరులు, అంధులకు మొబైల్ ఫోన్స్, లాప్‌టాప్‌ల పంపిణీ :**

జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బధిర, అంధ విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 3,95,000 రూపాయల విలువ కలిగిన 10 మొబైల్ ఫోన్లు, 7 లాప్‌టాప్‌లను విభిన్న ప్రతిభా వంతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందజేశారు.

**బేటీ బచావో.. బేటీ పడావో టోల్‌ఫ్రీ పోస్టర్ ఆవిష్కరణ**

జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సేవలకు సంబంధించిన ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నంబర్ల వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వాల్ పోస్టర్‌ను జిల్లాలోని ప్రతి అంగన్వాడీ సెంటర్లలో విధిగా ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ ఉదయభాస్కర్, జడ్పీ ఇంచార్జి సీఈవో మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి, డ్వామా పీడీ గంగా భవాని, డీటీసీ చందర్, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డీసీపీఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ పట్టాల కోసం నిరసన



**నెల్లూరు కల్చరల్, మేజర్ న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8 గంటల నుండి వెంకటేశ్వరపురం సెంటర్లో స్థానిక ప్రజలతో కలిసి రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సామూహిక నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్నా అనంతరం 53వ డివిజన్ సచివాలయం అడ్మిన్ సెక్రటరీ చైతన్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 53, 54 డివిజన్లో గల వెంకటేశ్వరపురం, గాంధీ గిరిజన కాలనీ, జనార్దన్ రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ మొదలైన ప్రాంతాలలో ఇళ్లకు మరియు స్థలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాలు లేవని అన్నారు. ఇదే పరిస్థితి నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే 70 శాతం ప్రాంతాలకు నెలకొని ఉందన్నారు. నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థకు ఇంటి పన్నులు, భవన నిర్మాణ అనుమతులకు ఫీజులు చలానాలు కోట్ల రూపాయల ప్రజలు చెల్లిస్తున్నారని, అయినా రిజిస్ట్రేషన్ పట్టాలు లేకపోవడం విచారకరమన్నారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. చిన్నపాటి ప్రభుత్వ ఉత్తర్వులతో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. నగర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఫారం పట్టాలు, హౌసింగ్ బోర్డు పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు మాత్రమే ఇళ్లకు ఉన్నాయన్నారు. ఈ పట్టాలు నామమాత్ర పట్టాలుగా మిగిలి ఉన్నాయన్నారు. బిడ్డల చదువు కోసం, పెళ్లిళ్ల కోసం, ఆపద వచ్చినప్పుడు ఆర్థిక అవసరాల కోసం ఉన్న ఇంటిని ప్రభుత్వ బ్యాంకులో తనకా పెట్టి రుణం తీసుకోవాలంటే, ఇప్పుడున్న పట్టాలు పనికి రావడం లేదన్నారు. పట్టణ ప్రాంతాలలో అనేక రకాలైన భూ సమస్యలు నెలకొని ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాలలో మాదిరిగానే పట్టణ ప్రాంతాలలో కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే సమస్య తీవ్రతను అర్థం చేసుకొని జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదికను సమర్పించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో దశలవారీ ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

# 30వ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సహకారంతో 30వ డివిజన్ ఏవీకే ఎస్టేట్‌లో సీసీ డ్రేన్ పనులకు స్థానిక నాయకులు శంకుస్థాపన చేశారు. గతంలో ఈ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీలో వర్షపు నీరు పోయేందుకు డ్రైన్ పైపులు లేని కారణంగా అక్కడ నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులకు గురవడంతో ఈ విషయాన్ని రూరల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి తిరుమల నగర్‌కాలనీలో డ్రెయిన్ పైపుల పని ప్రారంభించారు. అదేవిధంగా నక్క గోపాల్ నగర్‌లో కరెంటు స్తంభాలు ఇళ్లపైకి వాలి ఉండటంతో స్థానికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతుండడంతో ఈ విషయం ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి పోవడంతో నక్క గోపాల్ నగర్‌లో నూతన కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశారు. స్థానికులు ఎంతో సంతోషంగా రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, 30వ డివిజన్ ఇన్చార్జి ఆషిక్ అలీఖాన్, మాజీ ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు, 30 డివిజన్ టీడీపీ నాయకులు తురాక ఆనందరావు, ఓబుల్ రాజు, అత్తివరపు యానాదయ్య, కొండూరు మహేష్, జమీర్ భాయ్,



హఫీజ్ హుస్సేన్, కిరణ్, పల్లెపాటి వెంకటలక్ష్మి, రాముడు, లక్ష్మణ్, డిల్లిబాబు, కొండూరు శివ నారాయణ రాజు, తురక కృష్ణ, కొండూరు నాగలక్ష్మి, విక్రమ్, ఆరిఫా, అయ్యప్ప, సురేష్, బిజెపి నాయకులు తోట సుబ్బారావు, దుర్గా, జనసేన నాయకులు 30 డివిజన్ ఇంచార్జ కరీం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే అన్ని హంగులతో రాజధాని

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడి టెండర్లు రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ నెలాఖరుకు టెండర్లు దాదాపు పూర్తి చేస్తామని చెప్పారు. అసెంబ్లీ, హైకోర్టు ఐకానిక్ భవనాలకు జనవరి నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేస్తామన్నారు. ప్రపంచ బ్యాంకు 15 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించిందని వివరించారు. వరద పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరల్డ్ బ్యాంక్ సూచించిందని పేర్కొన్నారు. సీడ్ కేపిటల్‌లో 48 కిమీ మేర కాలువలు వస్తున్నాయని చెప్పారు. కేపిటల్ సిటీ వెలుపల రెండో దశలో వరద నివారణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరద నివారణ పనులకు నెదర్లాండ్స్ నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. రెండో దశ వరద నివారణ పనులకు సమగ్ర నివేదిక తయారీకి అథారిటీ ఆమోదం తెలిపిందని, ఆ పనులు పూర్తి చేస్తామన్నారు. అమరావతి చుట్టూ బైపాస్ రోడ్లు వచ్చినా ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్లు ఉంటాయని వివరించారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం సద్వినియోగం చేసుకోండి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఉచిత విద్యుత్తును అందించేందుకే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని రోడ్డులో ఉన్న స్పందన ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అక్కడ పలు సోలార్ ఏజెన్సీ వారు ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి అనంతరం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించలేక ప్రజలు విద్యుత్ బిల్లుల భారీ నుండి విముక్తి కలిగించేందుకే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రజలకి అందుబాటులో ఉన్న రామాయపట్నంలో 24 కోట్ల రూపాయల తోటి సోలార్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. సోలార్ వినియోగించడం వలన ప్రమాదాలతో పాటు కాలుష్యాన్ని కూడా నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఈ సోలార్ బిగించుకొని ఉచిత కరెంటు కరెంటును పొందడంతో పాటు మీరు నిలువ చేసుకున్న కరెంటును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చని తెలిపారు. సోలార్ సిస్టమును బిగించుకొనేందుకు ప్రభుత్వం నుంచి 20 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా కొనుగోలుదారులకు బ్యాంకు 80శాతం రుణాలు కూడా మంజూరు చేయిస్తుందని, కావలి నియోజకవర్గం ప్రజలు అందరు కూడా ఉచిత విద్యుత్తును పొందాలనుకుంటే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా మండలంలోని పలు శివాలయాల్లో సోమ వారం భక్తులు కార్తీక దీపాలు వెలగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గండిపాళెం, గుడినరవ, అప్పసముద్రం, లింగాలదొన, యర్రబల్లిగడ్డ, ఆర్లపడియ గ్రామాలతో పాటు ఉదయగిరి పట్టణంలోని పార్వతీ పరమేశ్వరాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్చకులు స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి జవహర్ భారతి కళాశాలలో సోమవారం శంకరన్ బ్లాక్‌లో కాలేజీ కరస్పాండెంట్ దొడ్ల మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు, పిడి మల్యాద్రి, సుధాకర్ రెడ్డి ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఘనంగా పూర్వ విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం గతంలో జవహర్ భారతి కళాశాలలో ప్రస్తుతం ఉండి రాష్ట్రంలోని మంచి పేరు ప్రఖ్యాతలు అదేవిధంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఉన్నత చదువులు చదివి శాసనసభ్యులుగా ఎన్నికై ఇదే కాలేజీకి ఈ విధంగా కలయికలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం శాసనసభ్యులకు శాలువాతో సత్కరించి పూల బుకేతో అభినందనలు అనంతరం కావలి ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ, చదువుకున్న చదువు నన్ను ఉన్నత స్థితిలోకి తీసుకు వచ్చిందని, అలాగే ఈరోజు జవహరర్ భారతి కళాశాలలో చదువుకొని ఈ కళాశాల తీసుకువచ్చిందని, ఈ కళాశాల వ్యవస్థాపకులు దొడ్ల రామచంద్రారెడ్డి కావలి కీర్తి ప్రతిష్టలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన కీర్తి ప్రతిష్టలు ఎంతో ఉన్నతమైనవి విద్యుతో ఏదైనా సాధించవచ్చు అని ఆయన నిరూపించారని తెలిపారు. ఇతర దేశాల్లో కూడా జవహర్ భారతి కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నారని, ఆ విధంగా నేను కూడా ఇక్కడే చదివి ఇక్కడే లెక్చరర్‌గా పనిచేసి, ప్రస్తుతం కావలి ఎమ్మెల్యేగా ఇక్కడికి రావడం పూర్వజన్మ సుకృతమైందని, ఎంతో సంతోషంతో తెలిపారు. జవహర్ బారతి కళాశాల సిబ్బంది పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శందా సిని ఫౌండేషన్ హాంకాంగ్ వారి సహకారంతో అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ రూరల్ డెవల ప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకు రాలు గోవాల బాల శైలజ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం జడ్పీ హెచ్ఎస్ పాఠశాల బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్ రావు సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు గంగాధరరావు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకొరకు వాలంటరీ సంస్థలు ముందుకు రావడం అభినందన నియమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు బాల శైలజ మాట్లాడు స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా స్త్రీలకు స్వయం ఉపాధి కోర్సులు క్రింద కుట్టు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి వారి శిక్షణకు గుర్తింపు సర్టిఫికెట్లను అందజేశామని, పర్యావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తుందని పర్యావరణాన్ని కాపాడేందుకు మన వంతుగా మొక్కలను పాఠశాలకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవ దత్తు, రమణయ్య, మధు, సుహాసిని, పుష్పమ్మ, వెంకటరమణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం రైతు సమ స్యలు పరిష్కరించాలని సీపీఎం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. మండలంలోని బండగానిపల్లి పంచాయతీలో పలువురు రైతులకు గడిచిన ప్రభుత్వాల హయాంలో భూ పంపిణీ చేసిందన్నారు. భూములు పొందిన రైతులు చదును చేసి చుట్టూరా కంచెలు ఏర్పాటు చేసి పంటలు సాగు చేయడంతోపాటు బ్యాంకుల్లో రుణాలు పొంది జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే ప్రస్తుతం ఆన్‌లైన్‌లో 1బీ, అండగల్ రాకపోవడంతో నోషనల్ ఖాతా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడ తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా రైతులకు 1బీ, అడంగల్ రావడంతోపాటు నోషనల్ ఖాతా తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, రైతు సంఘం నాయకులు తిరుపతయ్య, వెంకటసుబ్బయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయతీ బేతనియ పేటలో విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగల మరమ్మతలు జరిగాయి. ఎన్నో సంవత్స రాలుగా విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, పలుమార్లు తీగలు తెగిపోయి విద్యుత్ అంతరాయం ఏర్పడుతూ ఉండేది. టీడీపీ నాయకులు సంజయ్ ప్రోద్భలంతో కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి సహకారంతో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను విద్యుత్ శాఖ సిబ్బంది సోమవారం అమర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన మహిళ పై లైంగిక వేధింపులకు పంచాయితీ కార్యదర్శి అరెస్టు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు పంచాయతీ సెక్రెటరీ చెంచయ్య గిరిజన (32) మహిళపై లైంగిక వేధింపుల వ్యవహారంలో రాపూరు పోలీసులు అరెస్టు చేసారు. మండలంలోని కొటురుపాడుకు చెందిన నాగలక్ష్మి తన తండ్రి డెత్ సర్టిఫికెట్ ఇప్పించాలని పంచాయతీ సెక్రెటరీనీ కోరగా వీడియో కాల్ చేసి నగ్నంగా కనపడాలని రూమ్ బుక్ చేస్తాను రూమ్‌కు రావాలని నాగలక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై ఆమె జిల్లా కలెక్టర్‌కి, ఎస్పీకి ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డెత్ సర్టిఫికెట్ ఇస్తే 10లక్షలు తెలుగంగా డబ్బులు వస్తాయని తన కుటుంబ అవసరాలు తీరుతాయని కొరగా తాను చెప్పినట్లు వింటే పిలిచినప్పుడు వస్తే నీపని అవుతుందని తనని ఫోన్‌లో వేధిస్తున్నారని, పలుమార్లు నేను వేడుకున్న వినకపోవడంతో రాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ వేధింపుల నుండి తనను కాపాడాలనీ వెంటనే అతన్ని సస్పెండ్ చేయాలని ఆమె కోరారు.

## గ్రామంలో పర్యటించిన ఏ.లలిత



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల పట్టణంలో ఎరువులు, విత్తనాల కల్తీలు జరుపుతున్నాయని అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విషయం తెలుసుకున్న వ్యవసాయ అధికారి ఏ.లలిత సోమవారం కావలీ రూరల్ మండలంలో కొత్తపల్లి గ్రామంలో వరి నాడుమలను పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ.. కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు కావలి పట్టణంలోని ఇందిరా సీడ్స్‌లో పలు రకాల విత్తనాలు కొనుగోలు చేసి పొలంలో నాటితే అవి మొలకలు రాలేదని, కొత్తపల్లి గ్రామానికి చెందిన రవీంద్ర అనే రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇందిరా సీడ్స్ లో విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఇందిరా సీడ్స్ వద్దనుండి ఐదు రకాల వరి విత్తనాల నమూనాను సేకరించి నాణ్యత ప్రమాణాల కొరకు ల్యాబ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. విత్తనాలలో లోపం రుజువైతే విత్తన కంపెనీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా సోమవారం అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిత్యం అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం గుప్త కలుగోలమ్మపేటలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయములో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిత్యము అన్నదానం ఉంటుందని 33వ వార్డు నాయకులు ప్రముఖ ఆర్యవైశ్య నేత అమర యాదగిరి గుప్త తెలిపారు. అనేకమంది అన్నదాతలు ఈ కార్యక్రమానికి విరాళాలు అందిస్తున్నట్లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడరన్ నరసింహారావు, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్టు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పాలకులను వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోస్ట్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు పట్టణానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ పెసల శివశంకర్ రెడ్డి సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పాలకులను వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోస్టు పెట్టారన్నారు. ఈ పోస్టు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని రాబడిన ఫిర్యాదు మేరకు అతన్ని అరెస్టు చేసి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నామని ఆయన తెలిపారు.

# డయేరియా ప్రబలకుండా జాగ్రత్తలు వహించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కలుషిత తాగునీటితో ప్రబలే డయేరియా పట్ల ప్రజలందరికీ అవగాహన పెంచి నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ హెల్ప్ లైన్ సహాయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూర్య తేజ తెలిపారు. నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సచివాలయం కార్యదర్శులతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో 'డయేరియా నివారణ-తాగునీటి నాణ్యత' అంశంపై సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. కలుషిత తాగునీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన డయేరియా, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, ఇతర వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. నగర పాలక సంస్థ పరిధిలో అన్ని డివిజనుల్లో ఇండ్ల చుట్టూ, ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా గృహాల యజమానులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. దోమల లార్వా ఎదుగు దలకు దోహదపడే మంచినీటి సరఫరాలో లీకేజీ ప్రాంతాలు, వాడి పడేసిన టైర్లలో నిల్వ ఉండే నీరు, బహిరంగ ప్రదేశాల్లో డంప్ చేసిన ఖాళీ కొబ్బరి బోండాలలో నిల్వ ఉండే వర్షపు నీరు, పూల కుండీలు, వాడకంలో లేని నీటి తొట్లు, బావులపై ప్రజలందరికీ చైతన్యం కల్పించాలన్నారు. సూచించిన అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి దోమల ఎదుగుదలను నివారించే చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ల నుంచి సరఫరా అవుతున్న తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా సంబంధిత సచివాలయం కార్యదర్శులు తాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి, నివేదికలను ఉన్నతాధికారులకు అందించాలని సూచించారు. సచివాలయాల వారీగా కేటాయించిన ఫాగింగ్ మెషిన్లను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, అవసరమైన అన్ని ప్రాంతాల్లో దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లకు ప్రజలు సంప్రదించి అవసరమైన సహాయాన్ని పొందేలా ప్రచారం కల్పించాలని కమిషనర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కమీషనర్ నందన్, ఎస్ఈ రామ్ మోహన్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ అధికారి జిజియా బాయి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు, సచివాలయం అమెనిటీస్, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నవంబర్ 15 మహా కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేద్దాం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు చెరువు గణేష్ ఘాట్ ఇరుకళ్ళ పరమేశ్వరి దేవస్థానం స్వర్ణ లింగేశ్వర దేవస్థానం వద్ద నవంబర్ 15న మహా కార్తీక దీపోత్సవాన్ని సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ కే.వెన్నెల తెలిపారు. తొలి కార్తీక సోమవారం సందర్భంగా మహా కార్తీక దీపోత్సవం జరిగే ప్రాంగణం గణేష్ ఘాట్ స్వర్ణ లింగేశ్వర స్వామి ప్రాంగణం నందు నందు జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహా కార్తీక దీపోత్సవం సింహపురి మహిళల ఆధ్యాత్మిక చైతన్యానికి నిదర్శనమన్నారు. నెల్లూరు నగరం నలుమూలల నుంచి లక్ష మందికి పైగా మహిళలు ఈ కార్తీక దీపోత్సవంలో పాల్గొని మహిళలందరూదీపాలు వెలిగించేందుకు విధంగా ఏర్పాటు చూస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యకర్తలందరూ ఇంటింటికి వెళ్లి ఈ సింహపురి మహిళా పండుగను విజయవంతం చేసేందుకు మహిళలను ఆహ్వానిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులతో కలిసి కార్తీక సోమవారం పురస్కరించుకొని స్వర్ణ లింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణం నందు ఉసిరిక చెట్టు వద్ద దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి భయ్యా రంగ మల్లిక మాట్లాడుతూ.. శ్రీ రామానంద భారతి స్వామీజీ విశాఖపట్నం వారి సమక్షంలోఉదయం గో పూజతో మొదలయ్యే ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు మహాశ్రీ రామలింగ విగ్రహంను పురప్రజలచే అభిషేక కార్యక్రమాల నిర్వహించి పూజలు చేసుకునేందుకు ప్రతిష్ట గణపతి, వరాహ, రుద్రహోమాలు, శ్రీ భూ వరాహ స్వామి, కార్తీక దామోదర స్వామి వర్ల అర్చన కార్యక్రమం తదుపరి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. శ్రీ శక్తి పీఠం తిరుపతి రమ్యానంద భారతి మాతాజీ స్వర్ణ భారత్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీమతి దీపా వెంకట్, అవధాని డాక్టర్ బులుసు అపర్ణ, గీతా గాన ప్రవచన ప్రచారకర్త డాక్టర్ ఎల్‌వి గంగాధర శాస్త్రిలతో నెల్లూరు మహిళల ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ ర్యాలీ, జ్వాలా దీపం, ఆకాశదీపం, గంగా హారతి మహా కార్తీక దీపోత్సవం ప్రారంభం జరుగుతుందన్నారు. ఉపాధ్యక్షురాలు కోడూరు జయప్రద మాట్లాడుతూ.. సామూహికంగా మహా కార్తీక దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం మహిళల చైతన్యానికి దార్శనికిత అన్నారు. కార్తీక మాసంలోని ప్రతిరోజు విశిష్టమైనది భారతీయ ఆధ్యాత్మిక ప్రపంచమంతా కొనియాడుతుందన్నారు. సమన్వయకర్త పి.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలోని రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధులుఅధికారుల సమన్వయ సహకారంతో విజయవంతం చేస్తున్నామన్నారు. అందరికీ దీపారాధన సామగ్రి అందజేస్తున్నామన్నారు. గణేష్ ఘాట్ వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం శాశ్వత మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, ఉమాదేవి, గురవమ్మ, జయలక్ష్మి, సి.సురేఖ, డి.ప్రవీణ, రమాదేవి, హర్షవర్ధని, శాంతమ్మ, ఓలేటి సత్యనారాయణ, కోడూరు జయరాం, ముక్కాల వ్యాస ప్రసాద్, నరేంద్ర, అప్పల శ్రీధర్, బి.రంగరాజన్, పేటేటి భాస్కర్, గడ్డం విజయకుమార్, నాగ శ్రీనివాసులు, హర్షవర్ధన్ తోపాటు నెల్లూరు నగరంలోని పలు మహిళా భక్త మండళ్ళ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 33/11 కె.వి. వైఎంసీఏ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ కేబుల్ కలెక్టరేట్ ఫీడర్ నందు చెట్లకొమ్మల తొలగింపు కారణంగా ఆచారి వీధి, మధ్యపతి వారి వీధి, రాయాజి వీధి, ట్రంక్ రోడ్డు, యడ్లవారి వీధి పరిసర ప్రాంతాల్లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## తుది మెరుగులు దిద్దు కుంటున్న ఆలయం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సింహపురి గ్రామ దేవత ఇరుకళ్లల పరమేశ్వరి ఆలయానికి సమీపంలో స్వర్ణాల చెరువు వద్ద నూతనంగా నిర్మితమైన స్వర్ణ లింగేశ్వర స్వామి ఆలయం సర్వాంగా సుందరం రూపుదిద్దు కుంటుంటుంది. మహా శివునికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసాని పురస్కరించుకొని ఈ మాసంలోనే ఆలయం ప్రారంభం కానుంది. ఈ నిర్మాణం అత్యంత అద్భుతంగా నిర్మించారు. లింగకారంను భక్తులు ఇప్పటి వరకు మన ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా ఉందని నిర్మించిన శిల్ప కళాకారులను ప్రసంసిస్తున్నారు. తుది మెరుగులు దిద్దు కుంటున్న ఆలయం ఈ కార్తీక మాసంలో ప్రారంభం అవుతుంది.

## విచ్చలవిడిగా బెల్టు షాపులు..

▶ పట్టించుకోని అధికారులు

**కలిగిరి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా,కలిగిరి మండలంలోని కలిగిరిలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడ ఉన్న స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటల దాకా మూడు పూవ్వులు ఆరు కాయాలు లాగా వ్యాపారలు సాగిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, కలిగిరమ్మా దేవాలయం పరిసరాలో, తహసిల్దార్ కార్యాలయం ప్రాంతాలలో జోరుగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని చెప్పిన, కానీ నిబంధనలకు విరుద్ధంగా వారు వ్యవాహరిస్తున్నారు. కొన్నీ చోట్ల గొడవలు, కోట్లాటలు జరుగుతూనే ఉన్నాయు, ఇప్పటికైన మండలంలోని సంబంధిత అధికారుల జోక్యం చేసుకోని బెల్టు షాపులను నియంత్రించాలని మండలంలోని స్థానిక ప్రజలు కొరుకుంటున్నారు.

## పారిశుధ్యం మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి

### పెడతాం : పంచాయతీ కార్యదర్శి లెనిన్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెడతామని బ్రహ్మదేవి గ్రామపంచాయతీ కార్యదర్శి లెనిన్ అన్నారు. గత రెండు రోజులుగా ఈ పంచాయతీ పరిధిలో డ్రైనేజీ కాలవల్లో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. గోవిందరెడ్డి పాలెం గ్రామంలో పారిశుధ్యం పనులు పూర్తికాగా సోమవారం కోమటికుంట గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేశారు. పారిశుధ్యం కార్మికులు కాలువల్లో ఉన్న చెత్తా చెదారం, ఇతర వస్తువులను బయటకు తీశారు. స్థానిక పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన పనులను పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దోమలను నివారించే ప్రక్రియలో కాలువలు శుభ్రం చేస్తున్నామన్నారు. రెండు రోజుల తర్వాత తీసిన పారిశుధ్యం గుట్టలను బయటకు తరలిస్తామన్నారు. గ్రామస్థులు కూడా సహకారం అందించాలన్నారు.

## నూతన సీఐగా శివరామకృష్ణ రెడ్డి




**పొదలకూరు మేజర్ న్యూస్ :** నూతన సీఐగా శివరామకృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న రాంబాబు వీఆర్‌కి వెళ్లడంతో ఆయన స్ధానంలో రామకృష్ణారెడ్డి విధులకు హాజరయ్యారు. శివరామకృష్ణారెడ్డి గతంలో పొదలకూరు స్టేషన్‌లో సిఐగా విధులు నిర్వహించడంతో పొదలకూరు వాసులకు ఆయన సుపరిచితమే. గుంటూరు రేంజ్ వీఆర్‌లో ఉన్న రామకృష్ణారెడ్డి బదిలీపై పొదలకూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనీఫ్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్‌కు తెలియజేయండి

**- కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. విభాగాల వారీగా రెవెన్యూ-1, ఇంజనీరింగ్-13, అకౌంట్స్-6, అప్పాస్-1, టౌన్ ప్లానింగ్-9, పబ్లిక్ హెల్త్-6, హౌసింగ్-6, మొత్తం 42 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. అదేవిధంగా ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. వివిధ మధ్యమాల ద్వారా కంట్రోల్ సెంటర్ కు ఇప్పటి వరకు 909 ఫిర్యాదులను అందుకున్నామని, వాటిలో 718 సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించామని కమిషనర్ వివరించారు. స్థానికంగా పార్కుల నిర్వహణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులు కావడానికి ఆసక్తి చూపుతున్నారని, సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ ల ద్వారా తప్పనిసరిగా ప్రజల తోడ్పాటు తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అదనపు కమిషనర్ నందన్, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**తొలి కార్తిక సోమవారం కావడంతో..**

# భక్త జనసంద్రంతో నిండిన శ్రీ సిద్ధలయ కోన





**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర కోనలో తొలి కార్తీక సోమవారం సందర్భంగా భక్తులందరూ కూడా కార్తీక దీపాలు పెడుతూ ఘనంగా దైవారాధన చేస్తున్న భక్తుల కోరిన కోర్కెలు తీర్చే శ్రీ సిద్దేశ్వర స్వామి నీ ఎంతో భక్తిశ్రద్ధలతో వేడుకుంటారు. ఈ యొక్క కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు పాటు కార్తీక మాసాల దీపాలతో నిండి ఉంటుందని కార్తీక మాసంలో భాగంగా మూడో సోమవారం అత్యంత వైభవంగా జన సాంద్రత కలిగి ఉంటుందని భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సిద్దలయ్య స్వామి కమిటీ మెంబర్స్ తగిన చర్యలు తీసుకుంటూ ఉంటుందని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పోలీసు వారి సాయంతో, వాలంటీర్స్ సాయంతో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూసుకుంటామని కమిటీ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా భక్తులు మన నెల్లూరు జిల్లా నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. కోనలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ తెలియజేశారు.

# మర్రిపాడు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో ఎరువులు పురుగుమందుల దుకాణంలో కాలం చెల్లిపోయిన మందులు, అదేవిధంగా అధిక రేట్లతో అమ్ముతున్నారనే విషయం తెలుసుకున్న స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్ మరియు ఇంటర్నల్ స్క్వాడ్‌లో భాగంగా వింజమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.రామి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ధనలక్ష్మి స్పీడ్ దుకాణంలో కాపర్ ఆక్సి క్లోరైడ్ బై టాక్స్ ప్యాకెట్లు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేనందున 14,800 నగదు గల 37 ప్యాకెట్లను విలువ చేసే అమ్మకాలను సీడ్స్, పెస్టిసైడ్ దుకాణంలో నిలిపివేయడం జరిగింది. అంతేకాకుండా ఎరువులు పురుగు మందులు, విత్తనాల స్టాక్ నిల్వలను పరిశీలించి ఇన్ వాయిస్ స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకి మందులు అమ్మిన వెంటనే తప్పనిసరిగా బిల్లులను రైతులకు ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా అధిక ధరలకు విక్రయించినచో డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి ఉదయగిరి వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ దుకాణం డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తొలి కార్తిక సోమవార శోభ.. పోటెత్తిన భక్తులు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో శివాలయాలు మారుమోగుతున్నాయి. కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని పరమశివునికి బిల్వార్చనలు, రుద్రాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు, పంచామృతాలతో అర్చకులు అభిషేకాలు చేస్తున్నారు. భక్తులు పుణ్య స్నానాలను ఆచరించి కార్తీక దీపం వదులుతున్నారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయాల్లో 365 వొత్తులను వెలిగించుకొని మహిళలు ఉపవాసాలను ఆచరిస్తున్నారు. భక్తులు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణ చేస్తున్నారు. పట్టణంలోని చోళుల కాలం నాటి శివాలయం తోపాటు, సిద్ధలకొండ, బిరదవోలు, దేగపూడి, విరువూరు, చెన్నారెడ్డి పల్లి, ప్రభగిరిపట్నం శివాలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. వందలాది మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు అవసరమైన సౌకర్యాలను ముందుగానే నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## నాణ్యత ప్రమాణాలను పాటించాలి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** సీసీ రోడ్ల నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించాలని ఎంపీడీవో నగేష్ కుమారి కోరారు. మండలంలోని అన్నారెడ్డి పాలెం పంచాయితీ భద్రాచలం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కింద సీసీ రోడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. వీటిని నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుజిత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

**▸ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన పలువురు దివ్యాంగులు**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పలువురు దివ్యాంగులు సోమవారం జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు కూనపు రెడ్డి అరుణ, ఆవుల నాగేంద్ర, గూడూరు వెంకట రమణయ్య తదితరులు మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఎన్‌హెచ్ఎఫ్‌డీసీతో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల సంక్షేమ శాఖకు ఏడీని తక్షణం నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు చిట్టి కుమార్, మందా సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి న్యాయం చేస్తాం

**పబ్లిక్ పోలీస్ గ్రీవెన్స్‌కు 103 ఫిర్యాదులు** **జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ తెలిపారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 103 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరం తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో..** మర్రిపాడు పరిధికి చెందిన రత్నయ్య, కరిముల్లా లను, సీతారామపురం నకు చెందిన బాలయ్య, అతని కొడుకు ఐఏఎస్ ఆన్ లైన్ మార్కెటింగ్ సంస్థలో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో సంపాదించవచ్చు అని 3,00,000/- నగదును జమ చేయించి, డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేయగా, విచారించి న్యాయం చేయాలని ఆదేశించారు. అలాగే ఆత్మకూరు పరిధికి చెందిన మహిళ నెల్లూరు నందు ఓ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తుండగా కారు డ్రైవర్‌గా పరిచయమైన అరవ చిన్ని కన్న అనే వ్యక్తి, ప్రస్తుతం తన ఫోటోలను మార్ఫింగ్ చేసి పంపుతానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి న్యాయం చేయాలని ఆత్మకూరు సీఐ కు చెప్పారు.

- వేదాయపాలెం పరిధికి చెందిన మహిళను గూడూరు పరిధికి చెందిన కవిత అనే మహిళ, సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, మహిళ వద్ద 3లక్షలు నగదు తీసుకొని, నకిలీ ట్రైనింగ్ పత్రాలు అందించినట్లు, ఉద్యోగం లేక, నగదు తిరిగి ఇవ్వకుండా ఉన్నందున మోసపోయినట్లు తెలుసుకొని న్యాయం చేయాలని, ఒంగోలు పరిధికి చెందిన మహిళ, తన భర్త చెడు వ్యసనాలకు లోనై తనతో పాటు 6 సంవత్సరాల వయస్సు ఉన్న తన కుమార్తెను తీసుకెళ్ళాడని, వారి ఆచూకీ తెలియలేదని ఫిర్యాదు చేయగా, విచారించి ఆచూకీ కనుగొని, వారికి అప్పగించాలని ఆదేశించారు. ఇందుకూరుపేట పరిధికి చెందిన మహిళ, తన 13 సంవత్సరాల పాప అంగడికి వెళ్ళగా, అక్కడ ఆకతాయిలు వేధించినట్లు, విషయం తండ్రికి తెలపగా, వెళ్లి అడగడంతో తన భర్త మీద దాడికి యత్నించినట్లు, ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని విన్నవించగా, వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళను, ఇంటి పక్కనే ఉన్న మస్తాన్, అతని కుటుంబ సభ్యులు కక్ష్యపూరితంగా వారి ఇళ్ళ ఆక్రమించాలని దాడి చేస్తూ వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేయగా, విచారించి న్యాయం చేయాలని, రాపూరు పరిధికి చెందిన మహిళను తన తండ్రి మరణించడంతో డెత్ సర్టిఫికెట్ కొరకు పంచాయితీ కార్యాలయానికి వెళ్ళగా, నెలలు తరబడి కాలయాపన చేస్తూ ఇవ్వకుండా, చెడు ఉద్దేశ్యంతో ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదు చేయగా, విచారించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఆత్మకూరు పరిధికి చెందిన మహిళను భర్త, అత్తమామలు అధిక కట్నం కోసం వేధిస్తూ ఇంటి నుండి గెంటివేసారని, విచారించి న్యాయం చేయాలని, కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబాన్ని చక్కదిద్దాలని విన్నవించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, టీడీసీ డీఎస్పీ గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ బి.శ్రీనివాస రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలికి న్యాయం చేయాలి

**ఎమ్మార్పీఎస్ నేత పందిటి సుబ్బయ్య**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినిని మోసం చేసి వీడియో ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఆ అమ్మాయి ఆత్మహత్య ప్రయత్నానికి కారకుడైన మోసగాడు హాసన్‌ను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ సీమాంధ్ర అధ్యక్షులు పందిటి సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు బాధితురాలికి న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. అర్జీ తీసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ జరిపి బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు దీపోగు బాబు కప్పల దాసు, మంచు కామయ్య, పలిగల చిన్నయ్య, మధు, ధ్యానేలు, రియాజ్ జాలారి శ్రీను తదితరులు తెలిపారు.

## మురికి కూపంగా యాదవ్ బజారు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ప్రధాన గ్రామంలోని యాదవ్ బజారు రోడ్డులో మురికి నీరు చేరి చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మాధవ రావు తెలిపారు. రోడ్డుపై మురికి నీరు నిలబడకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యాదవపాలెం రోడ్డులో మురికి నీరు చేరి చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులైతే ఏమి, పాదాచారులు అయితే ఏమి చాలా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై మురికి నీరు చేరడం వలన స్థానిక ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అక్షర జ్ఞానం కలిగి ఉండాలి




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు అక్షర జ్ఞానం కలిగి ఉండాలని ఎంపీడీవో నగేష్ కుమారి అన్నారు. మండల కేంద్రమైన విడవలూరు లోని వెలుగు కార్యాలయంలో సోమవారం ఉల్లాస్ కార్యక్రమం పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు పై బడిన నిరక్షరాసులను గుర్తించి వారికి 6నెలల కాలంలో చదవటం, రాయటం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనికి విఓఏలు వాలంటీర్‌గా వ్యవహరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీఎం వెంకమ్మ, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ సుమిత్ర, రమణి, సీసీలు, విఓఏలు, మండల సమాఖ్య ఓబీ పాల్గొన్నారు.

**వీఎస్‌యూలో ఎస్‌పీఎస్ఎస్**

# డేటా విశ్లేషణపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వ్యాపార నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌పీఎస్ఎస్ ఉపయోగించి డేటా విశ్లేషణ" అనే అంశంపై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు హాజరయ్యారు. విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, అలాగే గౌరవ అతిథిగా కేజేసీ బెంగుళూరు నుండి డాక్టర్ సిహెచ్. రాజ్‌కమల్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు మాట్లాడుతూ.. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఆధునిక డేటా విశ్లేషణా పద్ధతులను నేర్చుకోవడంలో కీలకమైనది. ఎస్‌పీఎస్ఎస్ వంటి సాఫ్ట్‌వేర్‌లతో విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధనకు మరింత లోతైన అవగాహనను కలిగి, సమాచారాన్ని సమర్థవంతంగా విశ్లేషించగలరు. డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం విద్యారంగంలో, వ్యాపార పరంగా కూడా అత్యంత ముఖ్యం" అన్నారు. అంతేకాకుండా, 'విద్యార్థులు డేటా విశ్లేషణ నైపుణ్యాలను పొందటంతో పరిశోధనలో మెరుగైన ఫలితాలను సాధించగలరని, అన్వేషణాత్మకమైన ఆలోచనలకు విస్తృత వేదికను అందించగలరని" ఆయన చెప్పారు. కార్యక్రమంలో భాగంగా, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ డేటా విశ్లేషణకు సంబంధించి ఉన్నత స్థాయి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమం అధ్యాపకులకు డేటా విశ్లేషణా పద్ధతులపై అవగాహన పెంచి, వారి బోధనా ప్రమాణాలను మెరుగుపరుస్తుందని" అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ సిహెచ్. రాజ్ కమల్, ఎస్‌పీఎస్ఎస్ సాఫ్ట్‌వేర్ యొక్క ఉపయోగం, అన్వేషణాత్మక డేటా విశ్లేషణకు దాని ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. అనతరం డాక్టర్ సిహెచ్. రాజ్ కమల్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత శాలువా వేసి సత్కరించారు. వారి అమూల్యమైన విశ్లేషణా శిక్షణను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, విభాగ అధిపతి డాక్టర్ జి.సాయి శ్రవంతి, కోఆర్డినేటర్లుగా డాక్టర్ పి.చెంచురెడ్డి, డాక్టర్ జె.విజేత, డాక్టర్ వై.విజయ, డాక్టర్ ఆర్.మధుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసిల్దార్‌కి వినతి

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ అనిల్ కుమార్‌కు సోమ వారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం.సుదర్శన్ కలిసి మండలం లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ.. మండలంలోని గ్రామ పంచాయితీలలో పెండింగ్‌లో ఉన్న చిన్న, సన్న కారు రైతులు, పేదల భూములకు సంబంధించిన రికార్డుల విషయంలో ఉన్న అవకతవకలు పరిష్క రించాలన్నారు. అలాగే ప్రతినెలా చివరి వారంలో మండలంలోని ఒక గ్రామ పంచాయితీలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు వారియొక్క హక్కుల పట్ల అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతే కాకుండా మండల పరిధిలో అక్రమ మద్యం అమ్మకాలు ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నాయని వాటిని అరికట్టడంతోపాటు ప్రత్యేకంగా మహిళలకు సంబంధించిన విషయాల్లో ప్రతీ గ్రామ సచివాలయ పరిధిలోనీ మహిళా పోలీస్ ద్వారా గ్రామంలో మహిళలకు సంబంధించిన చట్టాలు వంటి అంశాల గురించి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల లబ్ధిదారులకు ఆయా సచివాలయాల్లో అవగాహన కల్పించేలా సంబధిత అధికారులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. అందుకు ఆయన స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# టిడ్కో చైర్మన్‌ని కలిసిన సమ్మన వెంకటసుబ్బయ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి తుమ్మలపెంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన పైన మర్యాదపూర్వకంగా కలిశారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఏఎంసీ నీటి సంఘాల, దేవాదాయ శాఖలో నామినేటెడ్ పదవులు కూటమిలో పార్టీలో కష్టపడిన వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన ఉపాధ్యక్షులు గాదంశెట్టి రవి సీనియర్ నాయకులతో కల వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, సాజిద్, షేక్ జిలాని, షమ్మీ, వీర మహిళ జ్యోతి కళ్యాణ్, శీను, మస్తాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నానది లోకి దిగి వ్యక్తి మృతి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మద్యం తాగిన మత్తులో పెన్నానదిలోకి ఈతకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని సూరాయపాలెం వద్ద సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిసిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్టీ కాలనీకు చెందిన ఆదిపూడి అంకయ్య మద్యం సేవించి ఈత కోసం సూరాయపాలెం వద్ద పెన్నానదిలోకి దిగి ప్రమాదవ శాత్తు మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్తీక సోమవారం కావడంతో.. భక్తులతో కిక్కిరిసిన అడవిలో శివాలయం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం ఆర్టీసీ ట్రైనింగ్ కాలేజ్ ఎదురుగా అడవిలో వెలసి ఉన్న స్వయంభు శ్రీ దుర్గాభవాని సమేత అభయ లింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు బ్రహ్మ కాలం ఉదయం 4:00 గంటలు నుండి భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణతో స్వామివారికి మహాన్యాస పూర్వ రుద్రాభిషేకాలు, ఏకాశి రుద్రాభిషేకములు భక్తులు తమ స్వహస్తాలతో ఓం నమశ్శివాయ అంటూ భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. మధ్యాహ్న సమయంలో భక్తులకు జి.శ్రీధర్, అరుణమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్వాములు భక్తితో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంకాల ప్రదోషకాలం సమయంలో అడవిలో శివాలయంలో వెలసివున్న శ్రీ దుర్గ భవాని సమేత అభయ లింగేశ్వర స్వామికి అభిషేకాలు చేసి ఆకాశ దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో ఓం నమశ్శివాయ అంటూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మెంబర్లు కొట్టె రామమూర్తి, బండి సీనయ్య, పికిలం జగదీశ్వరరావు యాదవ్, శగంరెడ్డి నాగిరెడ్డి, సాపలపల్లి చిరంజీవి ఆచారి, మేకల రవికుమార్, కొట్టె వెంకట సుమన్, కొమ్మూరు మునిశేఖరయ్య, ఆలయ ప్రధాన అర్చకులు సుమన్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం పెగళ్లపాడు వైఎస్సార్సీపీ నాయకులు కత్తెరపల్లి కొండారెడ్డి, సులోచనమ్మ దంపతుల కుమారుడు మల్లికార్జునరెడ్డి వివాహ వేడుకల్లో ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సోమవారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పెగళ్లపాడు గ్రామంలో జరిగిన వేడుకల్లో మర్రిపాడు మండల వైఎస్సార్సీపీ నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు, సిద్దంరెడ్డి మోహన్ రెడ్డి, గోపవరం కాశిరెడ్డి, చెన్ను వెంకటేశ్వర్ రెడ్డిలు వధువరూలను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శు భాభినందనలు తెలిపారు.

# సుందరయ్య నగర్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కందుకూరు పట్టణం ఆరో వార్డు సుందరయ్య నగర్ నందు ఉన్న సమస్యలు పరిష్కరించాలని కందుకూరు మున్సిపల్ కమిషనర్‌తో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ.. కందుకూరు పట్టణానికి సమ్మర్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం కోసం ఆరోజు అక్కడ నివాసం ఉంటున్న పేదల ఇల్లు తొలగించి పక్కనే ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగింది. రామతీర్థం నుండి కందుకూరు పట్టణానికి పరిసర ప్రాంతాలకు పైప్లైన్ ద్వారా మంచినీటి వసతి కల్పించారు సమ్మర్ స్టోరేజీ ఆనుకొని పక్కనే ఉన్న సుందరయ్య నగర్ లింబిని వనానికి మంచినీళ్ల పైప్ లైన్ గాని కొళాయి కనెక్షన్ గాని కల్పించలేదు సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం కోసం నివాసం ఉంటున్న ఇళ్లను తొలగించి పక్కనే ఇల్లు నిర్మించుకోమని స్థలం చూపించారు. ఆ సందర్భంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మాట్లాడుతూ.. సుందరయ్య నగర్ కాలనీ మోడరన్ కాలనీ చేస్తామని అన్నారు. ఆచరణలో ఇప్పటివరకు మున్సిపాలిటీ ట్యాంకర్ ద్వారా చాలీచాలని నీళ్లు పంపిస్తున్నారు తప్ప శాశ్విత పరిష్కారం చేయటం లేదని అన్నారు వీటితోపాటు పారిశుద్ధ్య



సమస్య అనేక సమస్యలు ఉన్నాయని ఈ సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ.. తక్షణమే మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపడతామని తెలియజేశారు. మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్‌కి సిపిఎం పట్టణ కమిటీ ధన్యవాదాలు తెలియ జేసినది ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు టి.వెంకట్రావు ఎస్.కె మల్లిక ఎం.పద్మ, ఎం.రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని ఈ కండ్రిక సమీపంలో భీమవరం గ్రామానికి వెళ్లే రహదారిలో ఆగి ఉన్న బైకును మరొక బైకు ఢీకొనడంతో సోమవారం సాయంకాలం ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భీమవరం గ్రామానికి చెందిన రసూల్ (45) రోజువారి లాగానే ఆత్మకూరుకు బేల్దారు పనులు నిమిత్తం వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి అతి కొద్ది సమీపంలో ఉన్నప్పటికీ స్కూటర్ పై వెళ్తూ మూత్రవిసర్జనకు ఆగిన వ్యక్తిని మరొక బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అరుణాచలంకు ప్రత్యేక బస్సు : డీఎం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కార్తీకపౌర్ణమి (కార్తీక సోమవారం సందర్భంగా ఈనెల15వ తేదీన ఆత్మకూరు నుండి అరుణాచలంకు ఒక ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేశామని స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ కరిమున్నీసాబేగమ్ తెలిపారు. నవంబర్14వతేదీ ఉదయం 8గంటలకు ప్రత్యేక సూపర్‌లగ్జరి బస్సు బయలుదేరేలా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్నారు. టిక్కెట్‌ధర రాను, పోను 1400 రూపాయలుగా నిర్ణయించామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని అరుణాచలంకు వెళ్ళే ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కరిమున్నీసాబేగమ్ కోరారు. కాణిపాకం, సిరిపురం గోల్డెన్‌టెంపుల్, అరుణాచలం గిరిప్రదర్శనం దర్శనాలుంటాయని ఆమె తెలిపారు. వివరాలకు డిఎం 9959225645, సీఐ 7382924753, డీటీ సుబ్బయ్య, కండక్టర్ 8555929504 నెంబర్లతో సంప్రతించాలని డీఎం కోరారు.

## రోడ్డుపై నిలిచిన మురుగునీరు

### పట్టించుకోని అధికారులు



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని కలిగిరిలో ఉన్న నడిమూరులో సిమెంట్ రోడ్డు పై నిల్వ అయిన వర్షాపు నీరు వెళ్ళాడనికి మార్గం లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు, ప్రజల ఇబ్బందిని పట్టించుకోని పంచ్చాయితీ వారు, రోడ్డుపై ఉన్న నీటినీ తొలగించాలని అక్కడ ఉండే వారు కోరుతున్నారు. నీరు ఇలా నీల్వ ఉండటం వల్ల అనేక రకమైన వ్యాధులు వస్తాయని కనుక పంచాయితీ అధికారులు రోడ్డుపై నిల్వ అయిన వర్షాపు నీటినీ తక్షణమే తొలగించి, బ్లీచింగ్ చల్లే ఏర్పాటు చేయాలనీ అక్కడ ఉండే స్థానిక ప్రజలు కొరుకుంటున్నారు.

# నెల రోజుల్లో సాధ్యమైన సమస్యలన్నీ పరిష్కరించాలి

**● ప్రత్యేక గ్రీవెన్స్‌కు పోటెత్తిన ప్రజానీకం ● సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**






**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల రోజుల్లో సాధ్యమైన సమస్యలన్నీ పరిష్కరించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావిజ్ఞాపనల కార్యక్రమానికి 550కి పైగా అర్జీలు వచ్చాయి. ప్రతి ఒక్కరినీ పలకరించి సమస్యలపై ఆరా తీస్తూ అర్జీలును ఎమ్మెల్యే సోమిరెడ్డి, నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష, మండల అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటగా వెంకటాచలంలో స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించామని, వందలాది మంది అర్జీలతో బారులుదీరారంటే.. గత ప్రభుత్వం ప్రజల కోసం ఏ స్థాయిలో పనిచేశారో అర్థమవుతోందన్నారు. పింఛన్లు, ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ల మంజూరు, రీసర్వేలో తప్పిదాలు, భూఆక్రమణలు సంబంధించిన సమస్యలపైనే మెజార్టీ వినతులు వచ్చాయి. అంగన్వాడీ భవనాల నిర్మాణాలను మధ్యలోనే నిలిపేశారు. పాఠశాలల్లో వసతులదీ అదే పరిస్థితి. శ్మశానాలకు దారులు లేవు.. ఉన్నవి ఆక్రమణకు గురయ్యాయని, ప్రతి ఊరిలో సచివాలయాలు పెట్టి, ఉద్యోగులను నియమించినా ఇన్ని సమస్యలు పేరుకుపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రైతులు అవసరమైతే సర్వే చేయమని దరఖాస్తు చేస్తారు. కానీ ఎవరూ కోరని రీసర్వేను చేపట్టి రైతులను సమస్యల్లో ముంచడమెందుకో పక్కా ఇళ్ల అసంపూర్ణ నిర్మాణాలపైనా పలువురు అర్జీలు ఇచ్చారు. వైసీపీ పాలనలో హౌసింగ్ శాఖను భ్రష్టు పట్టించారన్నారు. 2019కి ముందు కట్టిన ఇళ్లకు సంబంధించిన బిల్లులను కక్షపూరితంగా ఆపేశారు.. దళితులు, గిరిజనులు అనే తేడా లేకుండా అందరినీ ఇబ్బంది పెట్టారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క కాలనీ నిర్మాణం పూర్తిగా జరగలేదన్నారు. ఇప్పుడున్నది ప్రజల కోసం పనిచేస్తున్న మంచి ప్రభుత్వం.. ప్రతి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత మాతో పాటు అధికారులపై ఉంది. నెల రోజుల్లో సాధ్యమైన సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు.

# శంభో శంకర హర హర మహాదేవ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో వేకువజాముననే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి గంటల కొద్ది క్యూలో నిల్చొని ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. నెల్లూరు మూలాపేట మూలస్థానేశ్వర స్వామి భువనేశ్వరి అమ్మవార్ల ఆలయంలో పుష్పాలంకరణ చేశారు. సాయంత్రం వేళ భక్తులు కార్తీక దీపాలు వెలిగించి భక్తితో పూజలు చేస్తూ తరించారు. ఆలయ అధికారులు భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించారు. కార్తీకమాసంలో వచ్చే సోమవారానికి అత్యంత విశేషమైన ప్రాముఖ్యత ఉంటుంది. ఈ మాసంలో వచ్చే ప్రతి సోమవారం ఉపవాసం ఆచరించి రాత్రి దీపం వెలిగించి నక్షత్రాల దర్శనం చేసుకున్న తర్వాత భోజనం చేసే వాళ్ళు శివుని అనుగ్రహం పొందుతారని కార్తీక మహా పురాణం చెబుతోంది. కార్తీక సోమవారం రోజు చేసే పూజ అత్యంత ఫలమైనదిగా చెబుతారు. ఈరోజు ఉపవాసం ఉంటే అశ్వమేధ యాగం చేసిన ఫలితం లభిస్తుందని అంటారు. కార్తీక సోమవారం నాడు స్నానం, దానం, జపం అనేది చేయడం చాలా ముఖ్యమైనవి. ఈ మాసంలో చేసే ఉపవాసాలు ఆరు రకాలుగా ఉంటాయి. ఒంటి పూట భోజనం, రాత్రిపూట భోజనం, ఛాయానక్త భోజనం, స్నానం, తిలదానం, పూర్తి ఉపవాసం అని ఆరు విధాలుగా ఉపవాసాన్ని ఆచరిస్తారు.

# జానకి రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శోభ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలో వెలసియున్న గంగా పార్వతీ వద్దని సమేత శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి ఆలయం సోమవారం కార్తీక శోభను సంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయంలో దీపాలు వెలిగించారు. అయ్యప్ప స్వామి మాల ధారణ కార్యక్రమం జరిగింది. ఎన్నడూ లేని విధంగా జలదంకి గ్రామంతోపాటు పలు గ్రామాల భక్తులు గురుస్వాముల ఆధ్వర్యంలో సోమవారం మాల ధారణ జరిగింది. శివాలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్ స్వామి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం కార్తిక సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా కార్తీకదీపాలతో దేదీప్యమానంగా వెలుగొందింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.


సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49

## ప్రజా ఆరోగ్యంపై కళా ప్రదర్శన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా ఆరోగ్యం పై సోమవారం బ్రహ్మ దేవి జడ్పీ హైస్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం కళా ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. డమేరియా నివారణ, పారిశుధ్యం ప్రజారోగ్యంపై ప్రభుత్వం నియమించిన నలుగురు కళాకారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాలు ఏవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలి, విష జ్వరాలపై అవగాహన, ప్రకృతి గురించి తదితర అంశాల పైన అవగాహన కలిగించినారు. అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, విష్ణువర్ధన్ రావు, షేక్ అలిముత్తు, దాసరి శ్రీనివాసులు, మధు, వెంకట రమణయ్య, బొబ్బేపల్లి అంకయ్య, పంచాయతీ కార్యదర్శి లెనిన్, గ్రామ రెవెన్యూ అధికారి నారాయణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు అవగాహన కల్పిస్తూ ప్రజా ఆరోగ్యం పైన సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి మాట్లాడారు. సహజంగా వర్షాకాలంలో వేడి చేసిన త్రాగునీరు చల్లార్చి తాగాలని ఆయన సూచించారు. కొంతమేరకు విష జ్వరాలు రాకుండా ఉంటాయన్నారు. అదే విధంగా ఆయుర్వేద మందులు కూడా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిరమణ శివాలయంలో ప్రత్యేక పూజలు





**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్ :** ఏఎస్పేట మండలంలోని చిరమణ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు.